తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, నవంబర్ 21, 2025 | సంపుటి-1 సంచిక-338 పేజీలు- 14

The Largest Readers Local Digital Daily


## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన కలెక్టర్ !

- సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు పరిశీలన
- పార్కింగ్, హెలిప్యాడ్ పనులపై ఆరా
- జిల్లా కలెక్టర్ కే. హైమావతి

2





## ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- లక్ష్యసాధనకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది
- బాలసదనంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం

4

# సిగాచి మృతుల ఆత్మఘోష సీఎంకు పట్టదా?






### డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి

- బాధితులకు రూ.కోటి పరిహారం ఏమైంది ?
- నాలుగునెలలుగా ఎదురు చూపులే...
- యాజమాన్యానికి ఏజెంట్లుగా మారిన అధికారులు
- హైకోర్టు మొట్టికాయలు వేసినా ఎందుకు అరెస్ట్ చేయరు
- సిట్ వేయరు... అరెస్టులు చేయరు
- సిగాచి యాజమాన్యాన్ని కాపాడుతున్న కాంగ్రెస్ సర్కార్
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి మృతుల ఆత్మఘోష సీఎం రేవంత్‌రెడ్డికి వినిపించడం లేదా..? మృతి చెందిన వారి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పటి వరకు ఇవ్వని దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు దుయ్యబట్టారు. సిగాచి బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం ఏమైందని, నాలుగునెలలైన బాధితులకు పరిహారం అందలేదు...సిగాచి యాజమాన్యానికి ఆఫీసర్లు ఏజెంట్లు గా మారారు.. హైకోర్టు మొట్టికాయలు వేసినా మేనేజ్మెంట్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు...సిట్ వేయడం లేదు.. అరెస్టులు చేయడం లేదని ఆరోపిస్తూ గురువారం హరీష్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. సిగాచి యాజమాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే కాపాడుతుందని ధ్వజమెత్తారు. బాధిత కుటుంబాలకి ఇచ్చింది **26** లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది **74** లక్షలు.. ఇది ముఖ్యమంత్రి మాట తప్పడం కాదా?అని ప్రశ్నించారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నిస్సిగ్గుగా "బాధితులకు రూ. **40** నుండి **50** లక్షలు అందించాం" అని ప్రకటించడం అత్యంత శోచనీయమన్నారు.

వివరాలు 3 లో

ఉమ్మడి మెదక్ బ్యూరో, (సిరి న్యూస్)

## నిరుద్యోగ యువతకు ఉపాధే తన లక్ష్యం!

- కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి మరో ముందడుగు
- మూడేళ్ళలో పది వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- పలు ఐటీ కంపెనీలతో ఒప్పందం
- హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

2





## కూరగాయాలు

- కూరగాయలు పిరం..పిరం
- టమాట @ 60 రేటు ఘాటు
- కొండెక్కిన కోడిగుడ్డు
- ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు
- ఏది కొన్న కిలో @ 120
- కొడిపల్లి వారాంతపు సంతలో ఘాటెక్కిన కూరగాయ రేట్లు
- సామాన్య ప్రజల విలవిల

11

## విధి నిర్వహణలో విశిష్ట సేవలకు గుర్తింపు !

### హత్నూర ఎస్.ఐ శ్రీధర్‌రెడ్డికి దక్కిన గౌరవం

హత్నూర పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా సేవలందిస్తున్న శ్రీధర్ రెడ్డి విధి నిర్వహణలో చూపిన అంకితభావం, ప్రజాసేవ పరమైన కృషి, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రదర్శించిన చాకచక్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. సంగా రెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ స్థాయిలో ఒక్కరినే ఎంపిక చేస్తూ హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ పారి తోష్ పంకజ్ మంగళవారం ప్రత్యేకంగా ప్రశంస పత్రం అందజేశారు.

- హత్నూర, (సిరి న్యూస్)



5





# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలించిన కలెక్టర్ !

- సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు పరిశీలన
- పార్కింగ్, హెలిప్యాడ్ పనులపై ఆరా
- జిల్లా కలెక్టర్ కే. హైమావతి

**సిద్దిపేట, నవంబర్ 20(సిరిన్యూస్) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని నర్మేట గ్రామంలో రూ. 300 కోట్లతో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె.హైమావతి గురువారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి త్వరలో ఈ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. బీటీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాల పార్కింగ్, హెలిప్యాడ్ తదితర పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్, ఆర్అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు .ప్రారంభోత్సవ పనులన్నీ పక్కా ప్రణాళికతో, పగడ్బందీగా సిద్ధం చేయాలని ఆయిల్ ఫైడ్ అధికారులను సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ సదానందం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి,ఆయిల్ ఫైడ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ఆయిల్ ఫైడ్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి,ఏవో గీత,ఎమ్మార్వో మాధవి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు లింగం, సూర్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన ప్రొఫెసర్ శివలీల

- అభినందించిన అధ్యాపకులు, విద్యార్థులు

**సిద్దిపేట, నవంబర్ 20 (సిరిన్యూస్):** ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న కె.శివలీల తనదైన శైలిలో ఉన్నత విద్యలో రాణించి పీహెచ్డీ పూర్తి చేసుకుని డాక్టరేట్ పట్టా పొందారు. సిద్దిపేట జిల్లా మిట్టపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న కే. శివలీల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బయో కెమిస్ట్రీ విభాగంలోని మైక్రో బయాలజీ పరిశోధకురాలు ప్రొఫెసర్ మంజుల భాను పరిశీలనలో ఐసోలేషన్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఎల్ డి పి ఈ డిగ్రీ మైక్రోబ్స్ అనే కీలకమైన అంశంపై పరిశోధన సాధించి శివలీల డాక్టర్ పట్టా పొందారు. ఈ సందర్భంగా గురువారం మిట్టపల్లి బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు శివలీలలను శాలువతో సత్కరించి సన్మానించారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధే తన లక్ష్యం!

- కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి మరో ముందడుగు
- మూడేళ్ళలో పది వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయం
- పలు ఐటీ కంపెనీలతో ఒప్పందం
- హర్షం వ్యక్తం చేస్తున్న నిరుద్యోగులు

**నర్సాపూర్, నవంబర్ 20(సిరిన్యూస్) :** రాజకీయంలో ఎంతో బిజీగా ఉండడం సహజం.. అయినప్పటికీ తన నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తనవంతు శాయశక్తులా కృషి చేస్తున్నారు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి...ఇప్పటికే రాజన్న ఫౌండేషన్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మరో ముందడుగు వేసి ఏకంగా మూడేళ్ళలో పది వేల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. అనుకున్నదే తడవుగా పలు ఐటీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడంతో నియోజకవర్గంలో చాలామంది యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. రాజన్న ఫౌండేషన్ ద్వారా ప్రైవేటు రంగంలో రాబోయే మూడు సంవత్సరాల్లో 10,000 ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా నర్సాపూర్ లో రాజన్న ఎంప్లాయిమెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ప్రతి సంవత్సరం 3000 పైగా ఉద్యోగాల కల్పన కోసం సౌత్ ఇండియాలో ప్రముఖ కంపెనీతో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి ఒప్పందం చేసుకున్నారు. నర్సాపూర్ నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేటు రంగంలో 10,000 ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేకంగా పర్మనెంట్ ఎంప్లాయిమెంట్ సెంటర్ ప్రారంభించేందుకు సౌత్ ఇండియాలో ప్రముఖ హెచ్ఆర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల నిరుద్యోగ యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 70 కంపెనీల్లో వివిధ స్థాయిల్లో ఉన్న వందలాది ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. రాబోయే రోజుల్లో ఐటీ రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించనున్నారు. నవంబర్ నెలాఖరులోగా రిజిస్ట్రేషన్ పేజీ, టోల్ఫ్రీ నెంబర్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ నుండి రిజిస్ట్రేషన్, ఉద్యోగాల ప్రక్రియ ప్రారంభం కానుంది. కంపెనీ ప్రతినిధులు ప్రత్యక్షంగా గ్రామాల్లోకి వెళ్లి నిరుద్యోగుల అప్లికేషన్లు సేకరణ చేయనున్నారు. ఆయా ఉద్యోగాలకు కావలసిన వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫార్మా, టెలికాం, మ్యానుఫ్యాక్చరింగ్, రియల్ ఎస్టేట్, బీ.పీ.ఓ, యూ.పీ.ఐ, ఫైనాన్స్, రిటైల్, ఎలక్ట్రానిక్స్, మార్కెటింగ్, హాస్పిటాలిటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇన్సూరెన్స్, నర్సింగ్, ఆటోమొబైల్స్, సేల్స్, లాజిస్టిక్స్ తో పాటు పలు రంగాల్లో పది వేల ఉద్యోగాలు కల్పించనున్నారు. ప్రతి నెల సుమారు 300 ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కార్యాచరణ రూపొందించామని రాజన్న ఫౌండేషన్ ఛైర్మెన్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాల నియామకం మందకొడిగా కొనసాగుతున్నందున రాబోయే కొన్నినెలల్లో ఐ.టీ రంగంలో కూడా ఉద్యోగాలు కల్పిస్తామని తెలియచేశారు. పార్టీలకతీతంగా ఈ అవకాశాన్ని నర్సాపూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.








T. HARISH RAO
M.L.A.,
33-Siddipet Assembly Constituency

Hyderabad Office :
Flat No. 805,
MS-III Block, OLD MLA Quarters
Hyderguda, Hyderabad - 500029.
Contact No. 040-23114222,
Cell : 94404 71409
E-mail : harishrao1116@gmail.com

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గారికి,

**విషయం:** సిగాచి ప్రమాద బాధితులకు ప్రకటించిన కోటి రూపాయల పరిహారం ఇప్పటికీ అందలేదు. మీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారికి న్యాయం చేయాలని కోరుతూ బహిరంగ లేఖ.

సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని "సిగాచి" పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి, నాలుగు నెలలు గడిచింది. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నాయి. ఒకవైపు అయిన వారిని కోల్పోయి, మరోవైపు ప్రభుత్వ సాయం అందక గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఆనాడు ప్రమాద స్థలానికి వచ్చి, మృతదేహాల సాక్షిగా మీరు ఇచ్చిన హామి ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం శోచనీయం. పైగా పరిహారం అందించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. ముఖ్యమంత్రి చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఇక ఆ బాధితులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలి. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది.

# సిగాచి మృతుల ఆత్మఘోష సీఎంకు పట్టదా?

## డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి

- బాధితులకు రూ.కోటి పరిహారం ఏమైంది ?
- నాలుగునెలలుగా ఎదురు చూపులే...
- యాజమాన్యానికి ఏజెంట్లుగా మారిన అధికారులు
- హైకోర్టు మొట్టికాయలు వేసినా ఎందుకు అరెస్ట్ చేయరు
- సిట్ వేయరు... అరెస్టులు చేయరు
- సిగాచి యాజమాన్యాన్ని కాపాడుతున్న కాంగ్రెస్ సర్కార్
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ

**ఉమ్మడి మెదక్ బ్యూరో, నవంబర్ 20(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి మృతుల ఆత్మఘోష సీఎం రేవంత్‌రెడ్డికి వినిపించడం లేదా..? మృతి చెందిన వారి డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పటి వరకు ఇవ్వని దౌర్భాగ్య పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు దుయ్యబట్టారు. సిగాచి బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం ఏమైందని, నాలుగునెలలైన బాధితులకు పరిహారం అందలేదు...సిగాచి యాజమాన్యానికి ఆఫీసర్లు ఏజెంట్లు గా మారారు.. హైకోర్టు మొట్టికాయలు వేసినా మేనేజ్మెంట్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు...సిట్ వేయడం లేదు.. అరెస్టులు చేయడం లేదని ఆరోపిస్తూ గురువారం హరీష్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. సిగాచి యాజమాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే కాపాడుతుందని ధ్వజమెత్తారు. బాధిత కుటుంబాలకి ఇచ్చింది 26 లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది 74 లక్షలు.. ఇది ముఖ్యమంత్రి మాట తప్పడం కాదా?అని ప్రశ్నించారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శన మన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నిస్సిగ్గుగా "బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం" అని ప్రకటించడం అత్యంత శోచనీయమన్నారు.చికిత్స ఖర్చులను పరిహారంలో కోత విధించడం అమానవీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆచూకీ దొరకని 8 మందికి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు.సిగాచి యాజమాన్యానికి అధికారులు ఏజెంట్లుగా మారారు. బాధితులను చీదరించుకోవడం దారుణమన్నారు.కేంద్రం ప్రకటించిన రూ. 2 లక్షలు ఇప్పించే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.హైకోర్టు మొట్టికాయలు వేసినా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని ధ్వజమెత్తరు.తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి.. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని హరీశ్ రావు హెచ్చరించారు.పరిహారం కోసం బాధితుల చెప్పులు అరిగేలా తిరుగుతున్నా .. పాలకుల మనసు కరగడం లేదన్నారు."సిగాచి" పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి, నాలుగు నెలలు గడిచింది. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అయిన వారిని కోల్పోయి, మరోవైపు ప్రభుత్వ సాయం అందక గుండెలవిసేలా రోదిస్తున్నారని, ఆనాడు ప్రమాద స్థలానికి వచ్చి, మృతదేహాల సాక్షిగా మీరు ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం శోచనీయం. పైగా పరిహారం అందించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఇక ఆ బాధితులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలి. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని విమర్శించారు.

ప్రమాదం జరిగిన జూన్ 30న మీరు స్వయంగా వచ్చి, మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని ఘనంగా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మీడియా సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిజానికి ఏం జరిగింది? పరిహారాన్ని పరిహాసంగా మార్చారు. నాలుగు నెలలు గడిచినా పరిహారం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. వాస్తవం ఏమిటంటే గడిచిన నాలుగు నెలల్లో బాధితుల చేతికి అందింది కేవలం రూ. 26 లక్షలు మాత్రమే (కంపెనీ ఇచ్చిన రూ. 25 లక్షలు ప్రభుత్వ తరపున ఇచ్చిన రూ. లక్ష). ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో కుటుంబానికి ఇంకా రూ. 74 లక్షలు బాకీ పడ్డారు. ఇది మాట తప్పడం కాదా? హరీష్ రావ్ ప్రశ్నించారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నిస్సిగ్గుగా "బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం" అని ప్రకటించడం అత్యంత శోచనీయం. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ , ఇన్సూరెన్స్ డబ్బులను కూడా మీరు ఇప్పించే నష్టపరిహారంలో కలిపి లెక్కలు చెప్పడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. అది వారి హక్కు. అది మీ భిక్ష కాదు. ప్రభుత్వం వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి తప్పుడు లెక్కలు చెప్పడం దుర్మార్గం. అంతేకాక, చికిత్స పొందుతూ చనిపోయిన వారి ఖర్చులను కూడా పరిహారంలో కలిపి చూపడం మీ అమానవీయ పాలనకు అద్దం పడుతోంది. చావులో కూడా రాజకీయం చూసుకునే దుర్మార్గ సంస్కృతికి తెరతీశారు. గాయపడ్డ కార్మికులు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకుంటుంటే పట్టించుకునే నాథుడే లేడన్నారు.ప్రమాదంలో కాలి బూడిదై, ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాల రోదనలు మీకు వినిపించడం లేదా? ఈ 8 మంది సిబ్బంది ప్రమాదం జరిగిన రోజు విధులకు హాజరైనట్టు సీసీ టీవీ ఫుటేజీలు, బయోమెట్రిక్ ఆధారాలు ఉన్నప్పటికీ, వారికి కనీసం డెత్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో యంత్రాంగం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. 3 నెలల్లో సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పిన అధికారులు, ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు. డెత్ సర్టిఫికెట్ లేక ఆ కుటుంబాలకు బీమా డబ్బులు రాక, పరిహారం అందక నరకం అనుభవిస్తున్నారని వాపోయారు. నిబంధనల పేరు చెప్పి, ఆచూకి దొరకని వారిని మృతులుగా పరిగణించడానికి 7 ఏళ్లు వేచి చూడమనడం మానవత్వం అనిపించుకుంటుందా అని ప్రశ్నించారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రకటించిన రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటికీ బాధితులకు అందలేదు. కేంద్రంతో మాట్లాడి ఆ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.

ఇంత పెద్ద ప్రమాదం జరిగితే యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయలేదని సాక్షాత్తు హైకోర్టు మీ ప్రభుత్వాన్ని నిలదీసినా మీలో చలనం లేదు. సిట్ విచారణ జరిపించాలని డిమాండ్ ఉన్నా పట్టించుకోరు. దర్యాప్తు పేరిట కాలయాపన చేస్తూ, యాజమాన్యాన్ని కాపాడే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.

సీఎం మీ హామీని నమ్మి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మిక కుటుంబాలు మూడు నెలలు ఇక్కడే పడిగాపులు కాసారు. పరిహారం ఇక రాదేమోనని నిరాశ చెంది, కన్నీళ్లతో తమ సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. వలస కార్మికుల పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో గౌరవాన్ని చూపారు. కరోనా విపత్తు వేళ రైళ్లు ఏర్పాటు చేసి సొంత రాష్ట్రాలకు పంపారు. తెలంగాణ అభివృద్ధిలో వారూ భాగస్వాములేనని, వారు చేస్తున్న కృషిని అనేక సార్లు ప్రశంసించారు. కానీ మీరు మాత్రం వలస కార్మికుల మరణాలను కూడా రాజకీయంగా వాడుకున్నారు. అంతేగాని వారికి ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చ లేదు. పరిహారం మాట దేవుడెరుగు, చివరకు డెత్ సర్టిఫికేట్లు కూడా ఇవ్వలేని దుస్థితి. ఇక్కడే స్థానికంగా ఉన్న మన తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధిత కుటుంబాల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని ధ్వజమెత్తారు.

కన్నవారిని, కట్టుకున్నవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, పరిహారం కోసం ఆఫీసుల చుట్టూ, పరిశ్రమ చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. తిరిగి తిరిగి వారి చెప్పులు అరిగిపోతున్నాయి తప్ప, పాలకుల మనసు కరగడం లేదు. న్యాయం చేయమని అడిగితే పరిశ్రమ వద్ద ఉన్న ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది వారిని ఆదరించాల్సింది పోయి..ఈసడించుకుంటున్నారు. 'మా చేతుల్లో ఏమీ లేదు.. అంతా యాజమాన్యం దయ.. వాళ్లు చెబితేనే మేం చేస్తాం.. మాకు ఎలాంటి సమాచారం లేదు' అంటూ కసురుకుంటున్నారు. అయినవారిని కోల్పోయిన ఆవేదనలో ఉన్న వారిని ఓదార్చాల్సింది పోయి, విసుక్కుంటూ చీదరించుకోవడం దుర్మార్గమన్నారు.ముఖ్యమంత్రి ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే మీకు 54 కుటుంబాల కన్నీటి వేదన మీకు కనిపించడం లేదా. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సింది పోయి, ప్రభుత్వమే వారిని మరింత దుఃఖంలోకి నెట్టివేయడం అత్యంత అమానవీయం. ప్రమాదం జరిగినప్పుడు మీరు హడావిడిగా వచ్చి చూపించిన సానుభూతి కేవలం ప్రచారం కోసమేనా? బాధితుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వమే, నేడు యాజమాన్యానికి కొమ్ముకాస్తూ పారిశ్రామికవేత్తల చేతుల్లో కీలు బొమ్మలా మారడం తెలంగాణ సమాజం గమనిస్తోంది. ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టండి, మొద్దు నిద్ర వీడండి. ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం అందించి సిగాచి బాధితుల కన్నీళ్లు తుడవండి. లేదంటే ఆ కుటుంబాల ఉసురు మీకు, మీ ప్రభుత్వానికి తగలకమానదని హరీష్ రావ్ అన్నారు.



# ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- లక్ష్యసాధనకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది
- బాలసదనంలో ఘనంగా ప్రపంచ బాలల దినోత్సవం

**సంగారెడ్డి, నవంబర్ 20(సిరిన్యూస్):** సంగారెడ్డి బాలసదనంలో ప్రపంచ బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సౌజన్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాలసదనం విద్యార్థులు అనాథలమని అధైర్య పడకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి, నారాయణఖేడ్ పట్టణాల్లో బాలసదనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం మీకు అండగా ఉంటుంది. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి" అని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. పిల్లల సురక్షిత జీవనం కోసం ప్రభుత్వం అన్ని విధాల రక్షణ కల్పిస్తోందని ఆమె పేర్కొన్నారు. సోషల్ మీడియా నుండి దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే ధైర్యంగా చెప్పాలని సూచించారు. ఇక్కడున్న పిల్లలందరూ అడాప్ట్ అయ్యి తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లే రోజు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుంది అని కలెక్టర్ అన్నారు. బాలసదనాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, కస్తూరిబా స్కూళ్లు సహా జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలల్లో చదివే అవకాశం బాలసదనం విద్యార్థులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కోసం న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నాయి.







## నీటి సంరక్షణతోనే
# భవిష్యత్తు

- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్
- పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో 10 గ్రామాలు ఎంపిక




**సంగారెడ్డి, నవంబర్ 20(సిరిన్యూస్):** నీటి సంరక్షణ మీదనే భవిష్యత్తు ఆధారపడి ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్లో నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా వాటర్ హెడ్ ఎన్జీవోల ఆధ్వర్యంలో నీటి సంరక్షణ సుస్థిరమైన నీటి భవిష్యత్తు కోసం సంఘాలను సాధికారపరచడం జరుగుతుందనీ, ఈ కార్యక్రమంలో జిల్లాలో ఎంపిక చేసిన పది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో, ఎంపీడీవోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవజాతి మనుగడకు నీరే ప్రధాన కారణం అన్నారు ఎక్కడైతే నీరు పుష్కలంగా లభిస్తుందో ఆ ప్రాంతాలు అభివృద్ధి పరంగా ముందు వరుసలో ఉన్నాయన్నారు. తాగునీరు,సాగునీరు ప్రస్తుతం మన ప్రాంతంలో పుష్కలంగా లభిస్తున్నప్పటికీ నీటి వృధా కారణంగా నీటిని పొదుపుగా వాడుకోకపోవడం కారణంగా తగినంత నీటిని నిలువ చేయకపోవడం కారణంగా భూగర్భ జలాల అత్యధికంగా వినియోగించడం తదితర కాలంలో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడి సమస్య ఉందని సమస్యలు తలెత్తకుండా ఉండడం కోసం ప్రభుత్వం నీటి నిలువ ప్రాధాన్యతను ప్రజలకు వివరించడం కోసం వాటర్షెడ్ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టి అవగాహన కల్పిస్తుంది అన్నారు. కొన్ని పరిశ్రమలు వర్షం పడిన సమయంలో నీటి వ్యర్థాలను చెరువులు, కుంటలు, వాగులలోకి వదిలి నీటిని కలుషితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కంపెనీలను గుర్తించి పంచాయతీ కార్యదర్శి ఆ కంపెనీలకు నోటీసులు ఇవ్వడం, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎంపిక చేసిన పది గ్రామాలలో భూగర్భ జలాల పెంపు కోసం ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మల్కాపూర్, గుంతపల్లి, హరిదాస్పూర్, బాచుపల్లి, మన్సాన్పల్లి, గొల్లపల్లి, మారేపల్లి, కొండాపూర్, మహమదాపూర్ ఇతర 10 గ్రామాలను జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నీటి సంరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో బాలరాజు, భూగర్భ జల అధికారి డా.జి.మోహన్, డిపిఓ సాయిబాబా, కార్ల్స్బర్గ్ మిస్టర్ సీసీ అల్పట్ బ్రూవరీ హెడ్, గ్రౌండ్ వాటర్ ఎయిడ్ సునీల్ కుమార్, సీనియర్ టెక్నికల్ అడ్వైజర్, వాటర్ ఎయిడ్ ఆల్విన్ మనీష్ షా,వాటర్ ఐడ్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఏపీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధురాలికి అధికారుల అండ

- వృద్ధ మహిళ ఆశ్రమానికి తరలింపు
- జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి

**సంగారెడ్డి, నవంబర్ 20(సిరిన్యూస్) :** సంగారెడ్డి పట్టణంలోని 23వ వార్డులో నివాసం లేక ఒంటరిగా జీవిస్తున్న అనాథ వృద్ధ మహిళ పరిస్థితిని స్థానికులు జిల్లా అధికారులు దృష్టికి తీసుకొని రావడంతో అధికారులు వెంటనే స్పందించి వృద్ధ మహిళలకు ఆశ్రయం కల్పించారు. చలి తీవ్రత పెరుగుతున్న పరిస్థితుల్లో ఆమె ఆరోగ్యం ప్రమాదంలో పడకముందే చర్యలు తీసుకున్నారు. 23వ వార్డు మాజీ కౌన్సిలర్ కూన సంతోష్, టీవైఎ స్ఎస్ రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ కూన వేణు ఈ విషయాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖకు తెలియజేశారు. సమాచారం అందుకున్న జిల్లా సంక్షేమ అధికారి లలితకుమారి తక్షణ చర్యలకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ను ఆదేశించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకుని ఆమె వివరాలు సేకరించిన తర్వాత, అమీన్పూర్లోని మహిమ మినిస్ట్రీస్ నిర్వహిస్తున్న వృద్ధుల అనాథ ఆశ్రమానికి వృద్ధ మహిళను తరలించారు. అక్కడ మహిళకు అవసరమైన వైద్యం, భోజనం సంరక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.



# విధి నిర్వహణలో విశిష్ట సేవలకు గుర్తింపు !

## హత్నూర ఎస్.ఐ శ్రీధర్‌రెడ్డికి దక్కిన గౌరవం




**హత్నూర, నవంబర్ 20(సిరి న్యూస్):** హత్నూర పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా సేవలందిస్తున్న శ్రీధర్ రెడ్డి విధి నిర్వహణలో చూపిన అంకితభావం, ప్రజాసేవ పరమైన కృషి, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రదర్శించిన చాకచక్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎస్ఐ స్థాయిలో ఒక్కరినే ఎంపిక చేస్తూ హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డిని జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ మంగళవారం ప్రత్యేకంగా ప్రశంస పత్రం అందజేశారు.

### ప్రజల సమస్యలతో మమేకం..

పోలీసు అధికారిగా మాత్రమే కాకుండా ప్రజల సమస్యలను అర్థం చేసుకునే బాధ్యత గల సేవాభావంతో ఎప్పటికప్పుడు ముందుంటూ పనిచేయడం శ్రీధర్ రెడ్డి ప్రత్యేకత. మండల పరిధిలోని గ్రామాలన్నింటిలోనూ ప్రజలతో సమానంగా మెలిగి, సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేయడం ఆయన నిరంతర కర్తవ్యంగా కొనసాగిస్తున్నారు.

### రోడ్డు సమస్య పరిష్కారానికి ముందడుగు...

దౌల్తాబాద్ నుండి హత్నూర వరకు రోడ్డులో ఏర్పడిన గుంతలు పలు ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉండటాన్ని గుర్తించిన ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సంబంధిత శాఖలకు సమాచారమిచ్చి వెంటనే మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. సాధారణంగా తన శాఖ పరిధికి మించి ఉన్నా, ప్రజల భద్రత కోసమే ఈ చర్యలు తీసుకోవడం ఆయన ప్రజాభిముఖ ధోరణిని స్పష్టపరుస్తుంది.

### శాంతి భద్రతలపై ప్రత్యేక శ్రద్ధ...

ఉగాది, వినాయక నిమజ్జనం, దసరా, దీపావళి వంటి పండుగలు, గ్రామస్థాయి జాతరల వంటి సందర్భాల్లో శాంతి భద్రతలు కాపాడటంలో శ్రీధర్ రెడ్డి చూపిన ప్రణాళికా దక్షత ప్రశంసనీయం. ప్రతి కార్యక్రమాన్ని ప్రజలతో సమన్వయం చేసుకొని, ఎలాంటి అపార్థాలు లేకుండా, శాంతియుతంగా నిర్వహించేందుకు ఆయన శ్రమించారు. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు, వాలంటీర్లతో చక్కటి అనుసంధానం కల్పించి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నడిపించారు.



### విద్యార్థులతో మమేకం...

ఇటీవల స్థానిక పాఠశాలను సందర్శించిన ఎస్ఐ విద్యార్థులతో మాట్లాడుతూ వారి వ్యక్తిగత సమస్యలు, భద్రతా అంశాలు, చదువులో ఎదురయ్యే ఇబ్బందులు వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమకు సంకోచం లేకుండా చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఈ పరామర్శతో విద్యార్థుల్లో పోలీసులపై విశ్వాసం మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

### మండలంలో శాంతియుత వాతావరణానికి కృషి...

హత్నూర మండల పరిధిలో గత కొంతకాలంగా శాంతి భద్రతలు క్రమంగా మెరుగుపడటానికి, ప్రజలతో పోలీస్ శాఖ మధ్య నమ్మకం ఏర్పడటానికి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి చేసిన కృషి విశేషం. వ్యక్తిగతంగా ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ, చిన్నచిన్న వివాదాలనైనా చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రయత్నించడం వల్ల మండలంలో శాంతియుత వాతావరణం నెలకొంది.

### తనకెంతో ప్రత్యేక గుర్తింపు...

జిల్లాలో ఎస్ఐ స్థాయిలో ఒక్కరినే ఎంపిక చేయగా ప్రశంస పత్రం అందుకోవడం శ్రీధర్‌రెడ్డి సేవలకు లభించిన గొప్ప గౌరవం. విధి పట్ల కట్టుబాటు, నిజాయితీ, ప్రజలతో అనుబంధం ఇవన్నీ కలిపి శ్రీధర్ రెడ్డిని ప్రజాభిమానాన్ని సంపాదించిన అధికారిగా నిలబెట్టాయి. ప్రజా భద్రత కోసం పనిచేసే అధికారులకు ఇలాంటి గుర్తింపులు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని శ్రీధర్ రెడ్డి తెలిపారు. హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి అందుకున్న ఈ పురస్కారం పోలీసు విభాగం ప్రతిష్ఠను పెంచడమే కాక ఆయన సేవాభావాన్ని ప్రతిబింబిస్తుందని అధికారులు, సిబ్బంది కొనియాడారు.






# మత్స్యకారులను అన్యాయం చేసిన సీఎం !

- హామీలు వెంటనే అమలు చేయాలి
- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**సిద్దిపేట, సిరి న్యూస్ :** రాజకీయ కక్ష సాధింపు కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారుల బతుకులను ఆగం చేశాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మండిపడ్డారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు మేడికాయల వెంకటేశం, కీసరి పాపయ్యలు మాట్లాడారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు ఇచ్చి ముదిరాజులను ఆదుకుందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో మత్స్యకారులకు చేప పిల్లలు, సబ్సిడీ పరికరాలు ఇస్తానని, ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మారుస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టాక విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఉచిత చేప పిల్లలకు ఇవ్వాల్సిన డబ్బులు నేరుగా మత్స్య సొసైటీలోకి బదిలీ చేసి సబ్సిడీ పరికరాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పడిగే ప్రశాంత్, సుతారి రాజు, టైగర్ సతీష్, జెట్టి రాజేష్, పెండేలా బాలయ్య, యాట రాజేష్, సిద్దరబోయిన శ్రీనివాస్, కొత్త శంకర్, చెరుకు నారాయణ పాల్గొన్నారు.





- ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎంపీ మధు యాస్కి గౌడ్
- వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించిన పబ్బ స్వరూప రాణి రమేష్ గుప్తా కుటుంబ సభ్యులు



## శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో విశేష పూజలు

**శివంపేట్ నవంబర్ 20 ( సిరి న్యూస్)** :శివంపేట మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం భారతదేశ నలు మూలల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలాముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్కవి శిష్టలు తెలుసుకొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం ప్రజలు భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోవడం కోసం రావడం జరుగుతుంది అమ్మవారి ప్రీతి పాత్రమైన రోజు కార్తీక మాసం చివరి అమావాస్య కావడం సందర్భంగా శ్రీ భగ లాముఖి అమ్మవారి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు అమ్మవారి ప్రాంగణంలోని యాగ శాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా ఆలయ భూదాత పబ్బస్వ రూప రమేష్ గుప్తా పలువురు భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం పాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ పండితులు కామారెడ్డి ఆంజనేయ శర్మ అర్చకులు కమలేష్ పండిట్ శర్మ ఆధ్వర్యంలో భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన పంచామృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూర్ణాహుతితో విశేష పూజలతో ముగించారు వచ్చిన భక్తులకు పూజలు నిర్వ హించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అంద జేశారు కార్తీకమాసం చివరి అమావాస్య సందర్భంగా మాజీ ఎంపీ మధు యాస్కీగౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారుఆలయ ప్రాంగణంలో కీర్తిశేషులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త వారి స్మారకార్థం కుటుంబ సభ్యులు పబ్బ స్వరూప రమేష్ గుప్త పబ్బ స్వాతి మహేష్ గుప్తా రమాదేవి తిరుపతిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని వచ్చిన భక్తులకు వివిధ రకాల తో తయారు చేసిన అన్నదానం వితరణ చేశారు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని మహా ప్రసాదంగా స్వీకరించారు భక్తులకు షామి యానాలు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు ఏర్పాటు చేశారు ఈ కార్యక్ర మంలో ఆలయ ట్రస్ట్ సభ్యులుశాస్త్రుల పురు షోత్తమ శర్మ వెంకటరమణ శర్మ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ పబ్బా మహేష్ గుప్తా పత్రాల శ్రీనివాస్ గౌడ్ మరియు వ్యాపారవేత్త రంగా సురేష్ గుప్తా శ్రీకాంత్ గుప్తా, నందకుమార్ లక్ష్మీ నరసయ్య బాసంపల్లి పోచగౌడ్ కొండల్ బి.రామా గౌడ్ త్రినేష్ గౌడ్ యం. రాజు అశోక్ నవీన్ రమేష్ రాజీపేట రాములు, కిషన్ పీఎంజి యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కోలాహలంగా మారింది కిలోమీ టర్ మేర ట్రాఫిక్ వల్ల వాహనాలు నిలుపు కొని భక్తులు నడుచుకుంటూ అమ్మవారి ఆలయానికి వచ్చారు ఆలయం తరపున వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించారు మహిళా భక్తులు బెంగళూరు చెన్నై హైదరా బాద్ తదితర సుదిరా ప్రాంతాల నుండి అమ్మవారి దర్శన నిమిత్తం రావడం జరిగింది

## స్థానిక ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ నవంబర్ 20 (సిరిన్యూస్)** : పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గూగుల్ మీట్ ద్వారా గురువారం అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 492 గ్రామ పంచాయతీలకు, 4,220 వార్డులకు ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వ హించాలన్నారు. గూగుల్ మీట్లో జెడ్పిసిఓ ఎల్లయ్య, పంచాయతీ అధికారి యాదయ్య, తాహసిల్దారు ఎంపీడీవోలు ,ఎంపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



**చేగుంట నవంబర్ 20,సిరి న్యూస్)** : ఇంటి నుంచి బయటకు వెల్లిన యువకుడు అదృశ్యమైన ఘటన చేగుంట మండలంలో చోటుచేసుకుంది. ఎస్ చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకా రం.. వడియారం గ్రామానికి చెందిన నల్ల పరమేష్ (25) కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 18న మధ్య రాత్రి ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## శ్రీ శ్రీ చాముండేశ్వరి ఆలయంలో భక్తజన సందోహం

- మంజీరా నదిలో కార్తీక స్నానాలు

**చిలిపిచెడ్ నవంబర్ 20 (సిరి న్యూస్)** : చిలిపి చెడు మెదక్ జిల్లా లోని చిట్కుల్ గ్రామ శివార్లో వెలిసినటువంటి మంజీరా నది ఒడ్డున ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీశ్రీ చాముండేశ్వరి ఆలయం గురువారం భక్తుల దేవాలయంలో రద్దీతో కిటకి టలాడింది. పవిత్ర మైన కార్తీక మాసం చివరి రోజు గురువారం అమా వాస్య కావడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాలు అమ్మవారి నమస్కారాలతో మార్మోగాయి. అభిషేకం సహస్రనామా ర్చన, కుంకుమార్చన, అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు మంజీరా నది పుణ్యస్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం, సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.

## చెరువులో మొసళ్ల కలకలం




- ఉలిక్కిపడ్డ గ్రామస్తులు

**చేగుంట నవంబర్ 20,సిరి న్యూస్)** : మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని వడియారం గ్రామం లో ఉన్న చెరువులో మొసళ్లు కనిపించడం వల్ల ప్రజలు భయభ్రాం తులకు గురవుతున్నారు. చెరువుల్లో నీటి మట్టం పెరిగినప్పుడు లేదా వరదల సమయంలో మొసళ్లు బయటపడి, జనసంచా రంలోకి, లేదా చెరువులోకి రావడం జరిగిం దని, ఇవి రావడం వల్ల ప్రజలు భయభ్రాంతు లకు గురి ఆవుతున్నారు, ప్రమాదకరమైనవి: మొసళ్లు బలీయమైన మాంసాహారులు, చాలా శక్తివంతమైనవి, దగ్గరకు వస్తే తీవ్రంగా గాయ పరచగలవు అని ప్రజల భయం పట్టుకుంది,మొసళ్లను చూసిన వెంటనే ప్రజలు భయంతో పరుగులు తీసి, ఇతరులను హెచ్చ రిస్తున్నారు. జాగ్రత్త చర్యలు: అధికారులు, అప్ర మత్తత కోసం చెరువు గట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసారు, సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్ వివరణ కోరగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ని చెరువు లో ముసలిలు గురించి అడగ, చెరువులో రెండు ముసలు ఉన్నాయని గుర్తించామని, వీటి పైన జిల్లా డీఎఫ్ఓ ఆఫీసర్ గారికి ఇన్ఫర్మేషన్ ఇచ్చామని, చెరువులో నీళ్లు ఎక్కువగా ఉండడం వల్ల వాటిని పట్టుకోవడం కొంచెం ఇబ్బందిగా ఉందని, వీటిని త్వరలోనే పట్టుకుం టామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు సాయి కుమార్ గౌడ్, నాగరాజు, అనిల్, నవీన్ గౌడ్, రాజు, సమీర్, శివ, ప్రవీణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాంక్ అందించే సేవలపై అవగాహన



**తూప్రాన్ నవంబర్ 20 సిరి న్యూస్)** : తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో 72 వ జాతీయ సహకార వారోత్స వాల ముగింపు సందర్భంగా గురువారం రోజు నాడు మెదక్ డిసిసిబి తూప్రాన్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో గుండ్రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు బ్యాంక్ అందించే సేవలు సైబర్ క్రైమ్ పై బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ అవ గాహన కల్పించారు అలాగే విద్యార్థులకు బ్యాంకింగ్ సైబర్ సెక్యూరిటీ పై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు బ్యాంక్ మేనేజర్ పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల సమక్షంలో అందించారు ఈ కార్య క్రమంలో బ్యాంక్ మేనేజర్ ప్రసాద్ గౌడ్ ప్రిన్సిపల్ హనుమంత్ రెడ్డి ఉపాధ్యా యులు సంతోష్ మల్లిక ఇతర ఉపాధ్యాయులు బ్యాంక్ సిబ్బంది నరేందర్ రజని పాఠశాల విద్యార్థి విద్యార్థిని పాల్గొన్నారు





## ధాన్యం పరిశీలించిన ఆర్డీఓ నర్సాపూర్ మహేందర్ రెడ్డి

చిలిపిచేడ్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని, వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం చెడు మండల కేంద్రంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు కొనుగోలు వివరాలను ఆన్లైన్లో తప్పకుండా నమోదు చేయాలని రైతులకు నలబండి గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని ఆదేశించారు రైతులకు అవసరమైన టార్పాలిన్ తూకం యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని మిల్లుల వద్ద లారీలను పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు లోడింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచనలు చేశారు. మండల కేంద్రంలో ప్యాడ్ ప్రాబ్లం ఉందని రైతుల ద్వారా అధికారులు తెలుసుకున్నారు. రోజుకు రెండు లారీలు చొప్పున వస్తున్నాయని ధాన్యం వెళుతుందని రైతులు మరింత వేగంగా వడ్లు తరలించాలని, ఆర్డీవో గారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, చిలిపిచెడ్ ఎమ్మార్వో, సహదేవ్, ఆర్ఐ,సునీల్ చౌహన్, సిఓ, పోచయ్య రైతులు పాల్గొన్నారు. చిలిపిచేడ్ రైతులు పూసిన వడ్లు ప్రతి గింజ పూర్తిగా రైతులు ఆవేదన చెందవద్దని, వారికి ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు చెప్పడం జరిగింది.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు 72 క్రీడాకారులు ఎంపిక

- కోచ్ రవికుమార్ గణేష్



**చేగుంట నవంబర్ 20,సిరి న్యూస్):** చేగుంట మండలంలోని మోడల్ స్కూల్ ఆవరణలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 అండర్ 17 అండర్ 19 బాల బాలికల ఫెన్సింగ్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి దాదాపు 300 మంది పైన పాల్గొన్నారు. వీరిలో 72మంది క్రీడాకారులు ఎంపికైనట్లు కోచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు, ఈ పోటీలను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులు అండర్ 14 బాల,బాలికలకు ఈ నెల 21,22,23 తేదీలలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు జిల్లా పరిషత్ హై స్కూల్ లో టోర్నమెంట్ ఉంటుందని అండర్ 17 బాల,బాలికలకు ఈ నెల 23,24,25 తేదీలలో,అండర్ 19 బాల,బాలికలకు ఈ నెల 22,23,24 తేదీలలో నెల్లికుదురు పాఠశాలలోనే పోటీలు ఉంటాయని ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు నాగరాజు, సౌందర్య, శ్రీనివాస్, గణపతి, సమ్మయ్య కోచ్ కరణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెన్సింగ్ రెఫరీలు కరణం మల్లీశ్వరి,కౌండిన్య,అన్నం రవి,స్వర్ణలత, భవాని,నిశాంత్, శ్రీశాంత్ అంజలి,తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలకై ఉపాధ్యాయులు కృషిచేయాలి

- విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి
- విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు
- ఆర్సీవో రాజేశం





**కౌడిపల్లి, నవంబర్ 20 (సిరి న్యూస్) :** రాబోయే వార్షిక పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ రాజేశం అన్నారు.. ఎంజేపీటీబీసీ డబ్ల్యూ అర్ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ ఆర్ సి ఓ జే. రాజేశం గురువారం మండల పరిధి తునికి మహాత్మ జ్యోతి బాపులే స్కూల్ & జూనియర్ కాలేజ్, ను సందర్శించారు. ఉపాధ్యాయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. రాబోయే వార్షిక పరీక్షల్లో 100% ఫలితాలను సాధించే దిశగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని సూచించారు. జే రాజేశం పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులతో మాట్లాడి, బాగా చదవాలని, క్రమశిక్షణగా ఉండాలని, సంస్థ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ సందర్శనలో భాగంగా ఆర్సీవో విద్యార్థులతో పాటు మెస్‌లో భోజనం చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ హరిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఆర్వో బ్రిడ్జి పనులు ప్రారంభానికి పరిశీలించిన అధికారులు



**చేగుంట నవంబర్ 20,సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలో 228 రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వో బ్రిడ్జి పనులను ప్రారంభించేందుకు అధికారులు గురువారం సంయుక్త పరిశీలన చేపట్టారు. ఆర్వో బ్రిడ్జి నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరెంట్ లైన్లు, వాటర్ పైపులు, కమ్యూనికేషన్ కేబుళ్లను పక్కకి తరలించే పనులను పరిశీలించి సంబంధిత శాఖలకు సూచనలు ఇచ్చారు. అవసరమైన చోట్ల చెట్ల తొలగింపు ప్రక్రియను కూడా అధికారులు సమీక్షించారు.ఆర్వో బ్రిడ్జిపనుల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖతో కలిసి ప్రత్యామ్నాయ రహదారి మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు వాహనదారులకు స్పష్టమైన మార్గదర్శక సూచనలు అందించేందుకు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. 228 లెవల్ క్రాసింగ్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే చేగుంట- మెదక్ మధ్య వాహనాల రాకపోకలకు భారీగా సౌలభ్యం కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా పనులను వేగంగా పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు జగదీష్ ,సుధాకర్, చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిరణ్‌కుమార్,మిషన్ భగీరథ ఏఈ, ఆర్ & బి డీఈ నాగరాజు,మాజీ బిజెపి మండల అధ్యక్షులు భూపాల్,శేఖర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ లో లైట్లు సరిగా ఉండేలా ఏర్పాటు చేయాలి



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ
- మౌలిక వసతులపై కలెక్టర్ ఆరా

**మెదక్ నవంబర్ 20(సిరిన్యూస్) :** మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహ సముదాయన్ని జిల్లా కలెక్టర్ గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సదుపాయాలు, భోజన ఆరోగ్య పరిరక్షణ అంశాలను పరిశీలించారు.వసతి గృహంలో విద్యార్థులతో కలసి కలెక్టర్ మాట్లాడి,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారి,ఆహార నాణ్యత,వసతి గృహ పరిసరాల పరిశుభ్రత, దినచర్య నిర్వహణపై ఆయా సిబ్బందిని ప్రశ్నించారు.విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. చదువులో మరింత పురోగతి సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించారు.విద్యార్థుల రక్షణ, ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో కీలక సూచనలు చేశారు. వసతి గృహ సిబ్బంది నిర్లక్ష్యానికి తావుండదని, సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని విద్యార్థులకు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ విద్యాశాఖ నిబంధనల అమలును కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.



# ఇళ్ల యజమానులకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయండి

- కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
- చైర్మన్ దృష్టికి స్థానికుల సమస్యలు

**పటాన్ చెరు, నవంబర్ 20 (సిరి న్యూస్)** : పటాన్ చెరు డివిజన్ పరిధి లోని స్థానిక ప్రజలు ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకపోవడం వల్ల విద్యుత్ కనెక్షన్లు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు.. ఈ మేరకు గురువారం హైదరాబాద్ లో విద్యుత్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారుకి ని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి ) పరిధిలో ని వ్యక్తిగత ఆస్తి యజమానులకు నివాస యోగ్యత ధ్రువీకరణ పత్రం (ఆక్యుపెన్సీ సర్టిఫికెట్) జారీ చేయడం లేదని విషయం తమ దృష్టికి వచ్చిందని, అన్నారు. దీని వల్ల డివిజన్ పరిధి లోని స్థానిక ప్రజలు తమ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు పొందే విషయమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య కారణంగా పటాన్ చెరు డివిజన్ పరిధి లోని అర్హులైన గృహ యజమానులు విద్యుత్ కనెక్షన్లు పొందడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తప్పనిసరి చేయకుండా విద్యుత్ మీటర్లు, ప్యానల్ బోర్డు లను అందించడం కొరకు టీ జీ ఎస్ పీ డీ ఏల్ చైర్మన్ ఈ విషయాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వవలసిందిగా ఆయన మనవి చేశారు. ముఖ్యంగా 239 గజాల చదరపు గజాలలో ఉన్న ఆస్తులకు జీ ఎచ్ ఎం సి అధికారులు ఆక్యుపెన్సి సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం



వల్ల ఇళ్ల యజమానులు, విద్యుత్ శాఖ, జీ ఎచ్ ఎం సి విభాగాల వద్ద తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ కమిషనర్ కి తెలియ పరిచారు. ఆక్యుపెన్సి సర్టిఫికెట్ స్థానంలో ఉపయోగించగల ఏదైనా ప్రక్రియ, లేదా గుర్తింపు పత్రాలు సమర్పించ గలిగే వెసులుబాటు ఉంటే దయచేసి ప్రజలకు తెలియ జేయవలసిందిగా ఆయన విజ్ఞపి చేశారు.

# కంకర పోశారు.. రోడ్డు వేయడం మరిచారు..

- దానం పల్లి కిచ్చనపల్లి
- 1కోటి 40 లక్షలు మంజూరయ్యాయి



**అందోల్ నవంబర్ 20 (సిరిన్యూస్)** : అందోల్ మండల్ దానంపల్లి, కిచ్చనపల్లి, గ్రామ అభివృద్ధికి నోచుకోని రోడ్డు 15 రోజుల నుండి రోడ్డుపై కంకర పోసి అలాగే వదిలేశారు. అక్కడ ఉన్న గ్రామ ప్రజలు జోగిపేటకు వారి సొంత గ్రామాలకు వెళ్తుండగా ఎంతోమంది బైకులపై పడి గాయాల పాలయ్యారు. ద్విచక్ర వాహనాలు పంచరాయి ఈ రోడ్డు దీనస్థితిలో తయారయ్యిందన్నారు. రోడ్డు మంజూరైన ఇప్పటివరకు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ రెండు గ్రామాలకు రోడ్డును పట్టించుకునే నాధుడే లేడు. రోడ్డు శాంక్షన్ చేసి మంత్రి దామోదర్ రాజనర్సింహ రోడ్డు పనులకు ఈ రెండు గ్రామాలకు 1 కోటి 40 లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు. ఈ రోడ్డుకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే అని రెండు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు దీనిపై చర్యలు తీసుకొని త్వరత గతిన పనులు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# మరకత శివలింగాన్ని దర్శించుకున్న అందోల్ రంగనాథ గురుస్వామి నాగిరెడ్డి

**అందోల్ నవంబర్ 20 (సిరీన్యూస్)** : రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల్ చందప్ప గ్రామంలో వెలసిన చాళుక్య రాజులు క్రితం చెందిప్పలో స్థాపించిన మహిమగల మరకత శివలింగాన్ని దర్శించుకున్న అందోల్ రంగనాథ స్వామి సన్నిధానం గురు స్వామి నాగిరెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యుల మర్యాదపూర్వకంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వర గురుస్వామి అశోక్, మరియు సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.






# విజ్ఞాన భాండాగారం గ్రంథాలయాలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి

**సిరి న్యూస్, సిద్దిపేట** : గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానవంతులు కావాలని, చిన్నప్పటినంచే విద్యార్థులు గ్రంథాలు చదవడం అలవరచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. 58వ గ్రంథాలయ దినోత్సవ వారోత్సవ ముగింపు సమావేశాలు సిద్దిపేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగాయి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ అత్యాధునికంగా గ్రంథాలయంను అందుబాటులో తెస్తామన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, ఇష్టంగా చదువుతూ ముందుకు సాగాలన్నారు. వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడి సృష్టించాలన్నారు. కవి చొప్పదండి సుధాకర్ మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవితానికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల ప్రతిభ దాగదన్నారు. చిత్రలేఖనం, వ్యాసరచన, సుడోకో, జీకే, ముగ్గుల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యాశాఖ సూపరెండెంట్ రాజేశ్వరి, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం, న్యాయవాది మనోహర్, మామిడాల స్రవంతి, గ్రంథపాలకులు కె.రాజు, దాసరి రాజు, శ్రీనివాస్, ముజఫర్, మల్లయ్య, సాయి, హరి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.





## గీతంలో ఉల్లాసంగా
# కేక్ మిక్సింగ్ వేడుక

**పటాన్ చెరు, నవంబర్,20 (సిరి న్యూస్):** హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో గురువారం ఉత్సాహ భరితమైన, ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది. క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో ఆతిథ్య విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం, క్రిస్మస్ యొక్క వెచ్చదనం, స్ఫూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ,



ఆనందం, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. గీతంలో, ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆచారానికి మించి జరిగింది. ఎండిన పండ్లు, గింజలు (నట్స్), సుగంధ ద్రవ్యాలు, వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది చేతులు కలిపారు. కృతజ్ఞత, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు. సమాజం, భావోద్వేగం, భాగస్వామ్యం యొక్క ఆనందాన్ని ఈ వేడుక సూచిస్తుంది' అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. 'కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం. ఐక్యత, స్నేహం, పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుంద'ని ఆమె అన్నారు. ఈ కేక్ మిక్సింగ్ వేడుక ద్వారా ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించినట్టయింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, డైరెక్టర్-స్కూల్ ఆఫ్ టెక్నాలజీ & డీన్‌కోర్ ఇంజనీరింగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఆతిథ్య బృందంతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తంమీద ఇది వేడుకల స్ఫూర్తిని పెంచడమే గాక, ఈ సీజన్ లోనే చిరస్మణీయమైన కార్యక్రమంగా నిలిచి పోయింది.



# సాంద్రత పత్తి ప్రదర్శనపై క్షేత్ర దినోత్సవం




**అందోల్ నవంబర్ 20 (సిరిన్యూస్) :** అందోల్ మండలం కొట్టాల గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగుపేట వారి ఆధ్వర్యంలో ఎం చంద్రశేఖర్ రెడ్డి అనే రైతు క్షేత్రం దగ్గర అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసిన హెచ్డిపిఎస్ పత్తి పంటపై క్షేత్ర దినోత్సవం ఐ సి ఏ ఆర్ సి ఐ సి ఆర్ నాగపూర్ నిర్వహించడం నిర్వహించారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో వేసిన పత్తి పంట గురించి రైతులతో మాట్లాడుతూ సాధారణ పత్తి సాగు కంటే అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి, మొక్కల సంఖ్య పెరిగి ఎకరాకు 22,222 లేదా 25,000 మొక్కలు, తక్కువ పంట కాలం వల్ల ఒకేసారి పూత కాయలు రావడం వలన పంట తొందరగా చేతికి వస్తుంది. గులాబీ రంగు, కాయ తోచి పొరుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంలో పొందవచ్చు అని తెలిపారు. రైతు తన సాగు అనుభవాలు మిగతా రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే శివప్రసాద్, జోగిపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి రమాదేవి, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, ఏ ఈ ఓ లు యంగ్ ప్రొఫెషనల్ రేఖ మనోజ్, ఎస్ శ్రీకాంత్, కె ఆకాష్, నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ శివకుమార్, వేద సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ బాలాజీ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో సాయి తరుణ్ బాధ్యతల స్వీకరణ



**వట్టిపల్లి నవంబర్ 20 (సిరిన్యూస్) :** వట్పల్లి మండలానికి నూతనంగా వచ్చినటువంటి ఎంపీడీవో సాయి తరుణ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రతాప్ జెసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కాచూర్ రావు, దిగంబర్, విట్టల్ రావు, అశోక్ గౌడ్, అభిబ్ మియా, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారిగా విజయ

**పటాన్ చెరు, నవంబర్ 20 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి గా విజయ నియమితులయ్యారు. ప్రస్తుత డి ఈ ఓ ప్రొపెసర్ రాధ కృష్ణ సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో అదే ఆఫీసులో ఏ డీ గా పని చేస్తున్న విజయ ను ఎఫ్ ఏ సీ గా నియామకం చేశారు.

# యువరైతు హల్ చల్



- ఒంటిపై పెట్రోల్ పోసుకొని దూడ మల్లేష్ రైతు ఆత్మహత్యయత్నం
- అడ్డుకున్న స్థానికులు

**చౌటాకుర్ నవంబర్ 20 (సిరిన్యూస్) :** చౌటాకుర్ మండల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని దూడ మల్లేశం అనే రైతు ఆత్మహత్య యత్నం ప్రయత్నించాడు. చోటా కూర్ శివారులోని సర్వే నెంబర్ 15/27, 15/31 లో గత 50 సంవత్సరాలుగా కబ్జర్వ్ ఉండి సాగు చేస్తున్న రెండు ఎకరాల 37 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా పర్వత్ విజయభాస్కర్ రెడ్డి, పర్వత్ విష్ణువర్ధన్ రెడ్డి పర్వత్ అన్వేష్ రెడ్డిలు వేధిస్తున్నారని రైతు ఆరోపించాడు. ఈ భూమికి సంబంధించిన ఒప్పంద లిఖిత పత్రాలు బాధితుడి వద్ద లేకపోవడంతో ఏమి చేయలేమంటున్నా రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలంటూ రెవెన్యూ అధికారులను కోరిన బాధితుడు దూడ మల్లేశం నాకు అన్యాయం జరిగిందని ఎలాగైనా నా భూమి నాకు ఇప్పించాలని రెవెన్యూ అధికారులను కోరాడు.

### వందేమాతరం సామూహిక గీతాలాపన
## ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**పటాన్ చెరు, నవంబర్ 20, (సిరి న్యూస్):** డిసెంబర్ 1 వ తేదీన పటాన్ చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందే మాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్ చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐడీఏ బొల్లారం లక్ష్మీనగర్‌లో గంజాయి చాక్లెట్ రాకెట్ గుట్టురట్టు

**అమీన్ పూర్, నవంబర్ 20 (సిరిన్యూస్) :** బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధి లోని లక్ష్మీనగర్‌లో ఒరిస్సాకు చెందిన అజయ్ కుమార్ దాస్ (50), గత 20 ఏళ్లుగా బొల్లారం లో నివాసముంటూ పాన్ షాప్ నడుపుతున్నాడు. ఇటీవల ఒరిస్సా నుండి అక్రమంగా గంజాయి చాక్లెట్స్ తెచ్చి, ఒరిస్సా మరియు ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు అతడి పాన్ షాప్‌పై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మొత్తం 238 గంజాయి చాక్లెట్స్, 1,270 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీమ్ సహకారంతో వస్తువులను సీజ్ చేసి, నిందితుడు అజయ్ కుమార్ దాస్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. స్థానికంగ ఎవరైనా మత్తు పదార్థాల విక్రయిస్తే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అరికట్టేందుకు ఇలాంటి ప్రత్యేక దర్యాప్తు చర్యలు కొనసాగుతు ఉంటాయని పేర్కొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**సంగారెడ్డి నవంబర్ 20 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధ వంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధి కారులు / కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికా రులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికా రులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావర ణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజ ర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ , జెడ్పీ సి ఈ ఓ జానకి రెడ్డి, డీపిఓ సాయి బాబా , ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికా రులు ,తదితరులు పాల్గొన్నారు.



# హిజ్రాల ఆగడాలకు అమీన్ పూర్ పోలీసుల చెక్

- పోలీసు స్టేషన్ పరిధిలో 60 మంది హిజ్రాలకు కౌన్సెలింగ్
- వివాహాలు, శుభకార్యాల యాల్లో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేయండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్





**అమీన్ పూర్, నవంబర్ 20 (సిరిన్యూస్) :** సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, గారి ఆదేశానుసారం, అమీన్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో శుభకార్యాలకు వెళ్లి యజ మానులను ఇబ్బంది పెడుతున్న సుమారు 60మంది హిజ్రాలకు ఎస్హెచ్ఓ నరేష్, ఇనిస్పెక్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ. వివాహాలు, శుభకార్యాలయాలు, ఇతర ప్రజాప్రదేశాలలో ప్రజలను బయభ్రాంతు లకు గురిచేస్తూ, నేరపూరిత చర్యలకు దిగుతూ ఇబ్బందులు పెడుతు బలవంతపు డబ్బు వసూలు చేస్తే సహించేది లేదని కౌన్సిలింగ్ ఇస్తూ స్పష్టం చేశారు. చట్టానికి లోబడి, సమాజంలో అందరిల సాదారణ జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఇటీవల జిల్లా ఎస్పీ హరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యకలాపాలకు హిజ్రాలు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కేసులు నమోదు చేయాలని ఎస్హెచ్ఓలకు ఆదేశించినట్లు తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరి గినట్లయితే, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# బల్దియా పరిధిలో ప్రతి వీధిదీపం వెలగాల్సిందే

- అధికారులకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాలు



**పటాన్ చెరు, నవంబర్ 20 (సిరి న్యూస్) :** జిహెచ్ఎంసి పరిధి లోని పటాన్ చెరు, రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో గల ప్రతి వీధి దీపం వెలగా ల్సిందేనని, క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు లోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి విద్యుత్ విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా పరిధిలోని మూడు డివిజన్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు, లైట్ల పనితీరు పై ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో సమీక్షించాలని సూచించారు. కాలనీలలో వీధి దీపాలు వెలగక పోవడం మూలంగా అసాంఘిక కార్యక్రమాలు పెరిగి పోతాయని అన్నారు. శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను బిగించాలని ఆదేశించారు. వీధి దీపాల అంశంలో ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఈ సమావే శంలో విద్యుత్ విభాగం డిఈ లక్ష్మి ప్రియ, ఏఈ లికిత, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఏర్పాట్ల పై సమీక్ష




**గజ్వేల్ నవంబర్ 20 (సిరి న్యూస్)** వచ్చే నెలలో జరిగే కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ట్రాఫిక్ ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా రెండు సంవత్సరాల తర్వాత సమ్మక్కసారక్క జాతర నిర్వహణ జరుగుతుండడంతో, కొమురవెల్లి ప్రాంతంలో ఈసారి భక్తుల రద్దీ మరింత ఎక్కువగా ఉండే అవకాశ ముందని ఈ నేపథ్యంలో గురువారం నాడు ట్రాఫిక్ శాఖ తరఫున కోమురవెల్లి పరిసర ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్‌కు సంబంధించిన కీలక పాయింట్లు, రద్దీ ప్రాంతాలు, వన్‌వే అవసరాలు, డైవర్షన్ ప్లాన్‌లు మరియు పార్కింగ్ స్థలాలను పరిశీ లించి గుర్తించారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవసరమైన అదనపు బారికేడింగ్, చెక్‌పోస్టుల ఏర్పాటు, పార్కింగ్ నిర్వహణ వంటి అంశాలను అధికా రులు సమగ్రంగా సమీక్షించారు.ఈ సమీక్షలో గజ్వేల్ సీఐ మురళి ఎస్ఐ నీరేష్ మరియు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# కూరగాయాలు

- కూరగాయలు పిరం..పిరం
- టమాట @ 60 రేటు ఘాటు
- కొండెక్కిన కోడిగుడ్డు
- ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు
- ఏది కొన్న కిలో @ 120
- కౌడిపల్లి వారాంతపు సంతలో ఘాటెక్కిన కూరగాయ రేట్లు
- సామాన్య ప్రజల విలవిల

**కౌడిపల్లి నవంబర్ 20 (సిరి న్యూస్) :** కూరగాయల బేరమాడాలంటే సామాన్యుడికి భారంగా మారింది అమాంతం పెరిగిన రేట్లతో సామాన్య ప్రజలు కుదేలవుతున్నారు. కూరగాయల ధరలు కొండెక్కాయి. కొనాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. , పచ్చిమిర్చి ముట్టుకుంటే ఘాటెక్కుతున్నది. టమాట రూ.60-70 కి చేరుకుంది. మేమేం తక్కువ అన్నట్టు అన్ని కూరగాయల ధరలు వాటి వెంటే కొండెక్కి కూర్చున్నాయి. నెల రోజుల క్రితం ఉన్న ధరలతో పోల్చుకుంటే ప్రస్తుతం డబుల్ అవడంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మార్కెట్‌కు ఐదు వందల నోటుతో వెళ్లితే.. సగం సంచి కూడా నిండడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో కిలో కొనేవారు, పావుకిలో సరిపెట్టుకుంటున్నారు. కూరగాయల సాగు తగ్గిపోవడం, వర్షాలతో తోటలు దెబ్బ తినడం వల్ల ఈ పరిస్థితికి కారణమని తెలుస్తుంది. మార్కెట్‌కు ఎక్కువగా దిగుబడి వస్తే ధరలు అదుపులోకి వస్తాయని వ్యాపారులు అంటున్నారు. బహిరంగ మార్కెట్‌లో కంటే ఎంతో కొంత తక్కువ ధరలకు లభిస్తాయనుకు వారాంతపు సొంత ల్లో సైతం ధరలు ఎక్కువగానే ఉంటున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండించే రైతుకు ఎంత వరకు గిట్టుబాటు ధర లభిస్తోందో గానీ.. దళారులు మాత్రం బాగుపడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.సామాన్యులకు తప్పని కన్నీళ్లుసామాన్యుడు రూ.500 తీసుకుని మార్కెట్‌కు వెళ్తే పట్టుమని 4 రకాల కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. పచ్చిమిర్చి ధర రూ.100-120 చేరి అందనంత ఎత్తులో ఉంది. జిల్లాలోని పలు మండలాల్లోని వారంతపు సంతలు, వీధి దుకాణాల్లో సైతం కూరగాయల ధరలు పెరిగిపోవడంతో వాటిని కొనలేని పరిస్థితి నెలకొంది. నెల రోజుల క్రితం టమోట ధర రూ.10 నుంచి రూ.20 ఉండగా, నేడు ఏకంగా రూ.60 నుంచి రూ.80 వరకు చేరింది. నిత్యం కూరల్లో ఉపయోగించే ఉల్లిపాయలు గతంలో రూ.20 ఉండగా నేడు ఒక్కసారిగా రూ.30 కి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. బీరకాయ, గోరుచిక్కుడు, వంకాయ, కాకర కాయ, చిక్కుడు, బీట్‌రూట్, క్యారెట్, క్యాబేజీ, బీన్స్, ముల్లంగి తదితర కూరగాయల ధరలు రూ.100-120 మధ్య ఉండడంతో ప్రజలు బెంబెలెత్తుతున్నారు. ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మంచివని వైద్యులు చెప్పడంతో వాటి ధరలు పెరిగిపోవడంతో కొనలేక పోతున్నారు. మెంతి, పాలకూర, చుక్కకూర, గోంగూర వంటివి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఆదివారం వస్తే మాంసంలోకి కచ్చితంగా వాడే పుదీనా, కొత్తిమీర, వంటివి ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు కొనాలంటే ఆందోళనకు గురవుతున్నారు. కూరగాయలు, ఆకుకూరల ధరల గురించి వ్యాపారులను అడిగితే పంటలు పండడం లేదనే సాకుతో మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందని చెప్పి సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ధరల నియంత్రించడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.కార్తీక మాసాన.. ధరలు ఆకాశాన,,వర్షాల నెపంతో వ్యాపారులు కూరగాయల ధరలను అమాంతంగా పెంచేశారు. మరోవైపు కార్తీక మాసం కలిసి రావడంతో కూరగాయలకు భారీగా డిమాండ్ నెలకొంది. ఈ మాసంలో గృహ ప్రవేశాలు, వివాహాలు లాంటి శుభ కార్యాలు ఎక్కువగా ఉండటంతో పచ్చిమిర్చి, క్యారెట్, టమాట, బీన్స్, చిక్కుడు, వంకాయ, బీరకాయ లాంటి కూరగాయల ధరలన్నీ భారీగా పెరిగాయి. ఆకు కూరల ధరలు సైతం బాగా పెరిగాయి. జిల్లా అవసరాలకు సరిపడా కూరగాయలన్నీ దాదాపు ఇతర ప్రాంతాల నుంచే దిగుమతి అవుతున్నాయి. దీంతో వ్యాపారులు ఇష్టం వచ్చిన ధరకు అమ్ముతూ సామాన్యుల జేబులు లూటీ చేస్తున్నారు. ఇది చాలదు అన్నట్టు కోడిగుడ్డు ఏకంగా ఏడు రూపాయలకు చేరుకుంది ఇంకా ధర పెరిగే అవకాశం ఉందని వ్యాపారాలు చెప్తున్నారు. 120 నుండి 150 వరకు లభించే చేపలు 200-220 రూపాయలకు విక్రయిస్తున్నారు. దీనికి తోడు చికెన్ రేటు కూడా పెరిగిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ అధిక ధరలను చూసి ప్రజలు కొనలేం తినలేం అంటున్నారు.

**500 రూపాయలు పెట్టినా అరబస్తనే కూరగాయలు**

**గాదె నర్సింలు పంపల్లి**



గతంలో కౌడిపల్లి కూరగాయలు తేవడానికి వెళితే 200 తో బస్తా నిండేది రేట్లు పెరగడంతో 500 పెట్టినా అరసంచి నిండింది.

**రేట్లు పెరిగితే కొనుడు కష్టమే**

**మద్దూరి స్వరూప గృహిణి**



కూరగాయల రేట్లు అమాంతం పెరగడంతో కొనుడు భారంగా మారింది కూలీనాలి చేసుకొని బ్రతికే వాళ్ళకి పెరిగిన రేట్లు భారంగా మారాయి ఏది కొందామన్న అగ్గి మండుతుంది.



## చెత్త డంపింగ్ యార్డులుగా మారుతున్న

# పల్లె ప్రకృతి వనాలు







**నార్సింగి, నవంబర్ 20 (సిరి న్యూస్) :** గత ప్రభుత్వం పల్లెలలో పరిశుభ్రమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి తో పాటు గ్రామాలలో ఆహ్లాదకర వాతావరణం ఉండడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అంతటి మహోద్దేశ్యం తో ప్రజా ధనం తో ఏర్పాటు చేసిన శంఖాపూర్ గ్రామ పల్లె ప్రకృతి వనం కొందరి నిర్లక్ష్యం, అలసత్వం వల్ల చెత్త డంప్ లుగా మారుతుంది. నిధుల లేమి తో గ్రామ పంచాయతీ నుంచి చెత్త సేకరించే ట్రాక్టర్ రెండు మూడు రోజులకు ఒకసారి రావడం తో కొందరు చెత్తను వదిలించు కోవడానికి పల్లె ప్రకృతి వనం లో వేస్తున్నారు. చెత్త పేరుకోవడం తో దుర్గంధం తో పాటు దోమలు వివిధ జంతువులు వచ్చి పిల్లలు, పెద్దలు రోగాల పాలవుతున్నామని, చెత్త విషయాన్ని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని పరిసర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంభందిత అధికారులు ఇకనైనా స్పందించి చెత్తను వేయకుండా, వేసిన చెత్తను తరలించడానికి చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు. పల్లె ప్రకృతి వనం లో చెత్త వేస్తున్న విషయమై ఎంపీడీఓ వంగ ప్రీతి రెడ్డి ని వివరణ కోరగా క్షేత్ర స్థాయి పర్యటన చేస్తానని, చెత్తను తరలించడానికి వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని, చెత్త వేయడం పట్ల అవగాహన తో ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకుంటూ చెత్తను గ్రామ పంచాయతీ నుంచి చెత్త సేకరణ చేసే ట్రాక్టర్ లోనే వేయాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

▪ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



**మెదక్ నవంబర్ 20 (సిరిన్యూస్) :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి,ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలు, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు ఎస్పి మహేందర్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మిక సంఘం

# మండల అధ్యక్షునిగా ప్రశాంత్

- ఉపాధ్యక్షుడిగా తాటి మల్లేషం
- సంఘం ఏకగ్రీవ ఎన్నిక
- సంఘం బలోపేతానికి కృషి చేస్తా గౌడి చెర్ల ప్రశాంత్





**కౌడిపల్లి నవంబర్ 20 ( సిరి న్యూస్) :** మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఎన్నికలు గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో సంగం నూతన కార్యవర్గాన్ని సర్వ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా గౌడిచర్ల ప్రశాంత్, ఉపాధ్యక్షుడి గా తాటి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా బర్ల సాయి, కోశాధికారి రంగంపేట సురేష్, జాయింట్ సెక్రెటరీ కళ్యాణ్ కుమార్, ప్రచార కార్యదర్శి రెడ్డి దుర్గయ్య, హరిబాబు, ఏ రవి, బర్ల సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి మల్లికార్జునను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. వీరితోపాటు మాజీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, మాజీ అధ్యక్షులు జావిద్, బాలకృష్ణ, బర్ల కుమార్, రెడ్డి మధు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 లక్షల వ్యయంతో ప్రజలకు నీటి సౌకర్యం



**మనోహరాబాద్, నవంబర్ 20. సిరి న్యూస్) :** ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన ఒక యువకుడు రూ. 5 లక్షల సొంత వ్యయంతో ఏకంగా గ్రామంలో మూడు బోరు బావులు తవ్వించి నీటి సరఫరాను ప్రారంభించారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ కు చెందిన భాస్కర్ యాదవ్ ప్రజల ఇబ్బందులను గమనించి సమస్య తీర్చారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ముత్యాలమ్మ టెంపుల్ సమీపంలో ఉన్న శివాలయం బస్తీ వాసులకు మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఇది గమనించిన భాస్కర్ యాదవ్ ప్రజల కోరిక మేరకు బోరు వేయించారు. అలాగే రైల్వే స్టేషన్ వాడలో మిషన్ భగీరథ పైపులు పగిలిపోవడంతో అధికారులు ఏడాది నుండి పనులు చేపట్టలేదు. ఈ వాడ ప్రజలకు నీరు రాక పడుతున్న ఇబ్బందులను గమనించి బోరుబావి తవ్వించారు. డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నీటి కష్టాలు ఉండడంతో అక్కడ కూడా బోరు బావి తవ్వించారు. గురువారం తవ్వించిన బోరుబావులకు మోటర్లు బిగించి ప్రారంభించారు. దీంతో ఈ ప్రాంతవాసులు భాస్కర్ యాదవ్ ను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను తీర్చడమే తన లక్ష్యమని, తనకు ఎలాంటి రాజకీయాలు అవసరం లేదన్నారు. సామాజిక సేవ చేయడమే తన ముఖ్య ఉద్దేశమని భాస్కర్ యాదవ్ తెలిపారు.

మొబైల్ కోసం

# యువతి ఆత్మహత్య



**చేగుంట నవంబర్ 20,సిరి న్యూస్) :** మొబైల్ ఫోన్ కోసం యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మసాయిపేట మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దొంతి నాగ రాజు గౌడ్ తన కూతురు మహాలక్ష్మి (18)ఫోన్ తీసుకెళ్లి ఎక్కడో పోగొట్టుకున్నాడు. ఇంటికి వచ్చిన తర్వాత ఫోన్ విషయంలో మహాలక్ష్మి తండ్రితో కొత్త ఫోన్ కావాలని గొడవ పడింది. తండ్రి నాగరాజు గౌడ్ కొత్త ఫోన్ రేపు కొనిస్తానని చెప్పినప్పటికీ మహాలక్ష్మి తీవ్రంగా మనస్తాపం చెంది, ఇంటిలో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించి మృతదేహాన్ని తూప్రాన్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మహాలక్ష్మి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కార్తీక బహుళ అమావాస్య శ్రీగురు పీఠంలో విశేష పూజలు

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్



**శివంపేట్ నవంబర్ 20 (సిరి న్యూస్) :** కార్తీక బహుళ అమా వాస్య గురువారం శ్రీ గురుపిఠం గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణ లోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం లో ఉదయము 6 గంటల నుండి విశిష్ట పూజలు జరిగాయి శ్రీ దత్తాత్రేయ మహా స్వామికి అభిషేకం అష్టోత్తర అర్చన అర్ధికం సమర్పించారు .అదేవిధంగా శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉదయం 6: 30 కు కాకడ హారతి తదానంతరం అభిషేకము అష్టోత్తర అర్చనతో భక్తులు ఆశీస్సులు పొందారు. మధ్యాహ్న హారతి లో అశేష భక్తులు పాల్గొని బాబా ఆశీస్సులు పొందారు. శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగుని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, సేవరత్న అవార్డు గ్రహీత కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి గంగాధర్, రాజిపేట వెంకటేష్, పోచగౌడ్ సత్యనారాయణ, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రూటు మార్చిన ఇసుక మాఫియా

**తూప్రాన్ నవంబర్ 20 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఇల్లు కట్టడానికి ఇబ్బందికరంగా మారిన ఇసుక ఇబ్బందులు ఏ ఒక్క చిన్న పని చేయాలన్న ముఖ్యంగా ఇసుకతో కూడుకున్న వ్యవహారమే ఎక్కువగా ఉంటుంది ఎ కట్టడాల కైనా ఇంటి వద్ద ఏ ఒక్క చిన్న రిపేరు కైనా ఎరకమైన ఎక్కడైనా ఈ మేస్త్రీ పనికి సంబంధించిన ముఖ్యమైన అవసరం ఇసుక తోనే ఉంటుంది ఈ వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల వల్ల నదులు వాగులు చిన్న చిన్న కుంటలు ఎక్కడి కక్కడ నీటితో నిండుకుండలా మారడంతో ఇసుక రవాణాకు ఎక్కడ లేని ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రభుత్వం నుండి అనుమతి చేసే ఇసుక రవాణాకు సంబంధించి డీడీలు రాకపోగా ఇసుక డిమాండ్ భారీగా పెరిగిపోయింది దీన్నే అదునుగా తీసుకున్న ఇసుక మాఫియా ఇస్తానుసారంగా అక్రమ ఇసుక రవాణాకు ఎగబడుతున్నారు అయితే రాజకీయ నాయకుల ఒత్తిడి వలన ఇరిగేషన్ శాఖ నుండి రెవిన్యూ శాఖ నుండి ఏదో తూతూ మంత్రంగా ఒక లేఖ మండల స్థాయి సీనియర్ నాయకుడికి చేరుతుంది తరువాత జరుగుతుంది ఇసుక మాఫియా బాగోతం మాఫియా చేతికి రాగానే అది ఉండేది జిల్లాలోని ఒక మండలానికి సంబంధించి మాత్రమే ప్రభుత్వ అవసరాల కోసం నిర్మిస్తున్న భవనానికి అని మాత్రమే అక్కడ ఉంటుంది అంతే కాకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు అని దానిపైన సమయం కూడా నిర్ణయిస్తారు అధికారుల ఉదాహరణకు వెల్దుర్తి మండలం నుండి చేగుంట మండలానికి అనుకుందాం కానీ జిల్లాలో తూప్రాన్ మండలం మనోరా బాద్ మండలం శివంపేట మండలం ఎక్కడికైనా ఎరకంగా అయినా మా ఇసుక మాఫియా లారీలు వస్తాయి అద్దు అదుపు ఉదయం రాత్రి అని తేడా లేకుండా జరుగుతున్నది అక్రమ ఇసుక మాఫియా లారీలను రాత్రి వేళలోవాహనాల తనిఖీ నిర్వహిస్తున్న అధికారులకు లారీ కనబడి ఎక్కడ నుండి వస్తుంది ఎక్కడికి వెళుతుంది లారీలో ఇసుకకు వే బిల్ అనుమతి ఉందా అడగడంతో పక్క మండలానికి ఉన్న లేఖను అధికారికి చూపిస్తారు ఇక్కడ అనుమతి లేదు లారీని సీజ్ చేస్తున్నాం అనడంతో 10 నిమిషాలలోనే సారుకు ఫోన్ వస్తుంది సార్ అది మన లారియే కానీ అనుకోకుండా డ్రైవర్ కు రూట్ తెలవకపోవడంతో మీ మండలానికి వచ్చాడు సార్ అది మనదే మా మండలంలో గవర్నమెంట్ వర్క్ నడుస్తుంది అక్కడికి తరలిస్తున్నాం పంపించండి లేదంటే మీ పై ఆఫీసర్ కు చేయాల్సి ఉంటుంది ఇకపైన నీ ఇష్టం అని హెచ్చరించడంతో చిన్న స్థాయి అధికారులు వదిలేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.. రూటు మార్చిన ఇసుక మాఫియా బయటపెట్టిన తూప్రాన్ మున్సిపల్ ఇసుక లారీ యజమానులు డీడీలు రాక ఇసుక దొరకక నెలల తరబడి లారీలను నిలుపుకన పరిస్థితి ఈ సమయంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఒక లారీని గమనించి ఆపగా ఇసుక పైన రోబో సాండ్ ను చల్లి కింద ఇసుకను దొంగ రవాణా చేస్తున్నట్టు గమనించి లారీని ఆపి చూడగా రూటు మార్చిన ఇసుక మాఫియా బాగోతం బయటపడడంతో లారీని పోలీసులకు అప్పగించిన యజమానులు వారు మాట్లాడుతూ వెల్దుర్తి మండలం నుండి రాత్రి వేళలో ఉదయం పూట భారీగా ఇసుక దొంగ రవాణా చేస్తున్నట్లు వారు బాధపడుతుమా కడుపులు కొడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఫైనాన్సులు కట్టలేక పోతున్నాం డ్రైవర్లకు నెల జీతాలు ఇవ్వలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మధ్యతరగతి వ్యక్తులు చిన్నపాటి జెసిబి తో ట్రాక్టర్ ద్వారా ఇంటికి గాని పశువుల కొట్టాలకు మట్టి తీసుకెళ్తున్న వాటిని హడావిడిగా వచ్చి పట్టుకునే అధికారులు ఇప్పుడు ఆపలేరా పట్టుకోలేరా సంబంధిత శాఖలు మైనింగ్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు ప్రజలకు ఒక న్యాయం నాయకులకు మరో న్యాయం అనే ఆరోపణలు వస్తున్నాయి.. ఇన్ని రోజుల నుండి అల్లి వాగ్ లో నుండి ఇసుక రవాణా జరుగుతున్న అంత పెద్ద ప్రభుత్వ నిర్మాణాలు ఎక్కడ జరుగుతున్నాయి రెండు మూడు భారీ హిటాచీలను పెట్టి రాత్రి పగలు నడుస్తున్న పట్టించుకోకపోవడం ఏమిటి అని ప్రజలు అసహనం వ్యక్తం !చేస్తున్నారు అధికారుల ఇంత పెద్ద ఇసుక మాఫియా జరుగుతున్న పట్టించుకోక పోవడం ఇన్ని సంవత్సరాలలో ఈ ప్రాంతం నుండి గ్రామస్తులకు గాని ప్రభుత్వ భవనాలకు గాని ఎన్నడు అనుమతి ఇవ్వని అధికారులు ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదు ప్రజలు ఆశ్చర్య పోతున్నారు

**వివరణ**
**తూప్రాన్ సీఐ రంగా కృష్ణ**



వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామం నుండి గవర్నమెంట్ పనుల కోసం అనుమతితో వెళుతున్నదన విషయం తెలుసు కానీ మూడు రోజుల క్రితం ఇసుక లారీని తూప్రాన్ లారీ ఓనర్ అసోసియేషన్ వారు ఆపి మా పోలీస్ కు అప్పగించారు ఎలాంటి అనుమతులు లేని కారణంగా దానిపైన కేసు నమోదు చేయడం కూడా జరిగింది చట్టం అనేది అందరికీ ఒకటే ఉన్నవాడు లేనివాడు అనేది ఏమీ ఉండదు మా దృష్టికి తీసుకొస్తే చట్టపరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటాం అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నది అన్న విషయం మా దృష్టికి రాలేదు అలాంటిది ఏదున్నా కఠిన చర్యలు తీసుకుంటాం లారీలను సిజ్ చేసి మైనింగ్ సంబంధిత శాఖలకు అప్పగిస్తాం కేస్ ఫైల్ చేస్తాం అని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు



# బాలల హక్కులను కాపాడాలి

- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య



**మెదక్ నవంబర్ 20 (సిరిన్యూస్) :** మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా, ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ బాలలందరు తమకు ప్రసాదించిన హక్కులైన జీవన హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు మరియు పాల్గొనే హక్కులను సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.పిల్లలందరికీ కార్మికత్వం, బాల్య వివాహాలు, వేధింపులు అక్రమ రవాణా వంటి వాటి నుండి రక్షణ పొందే హక్కు ఉంది అని ప్రమాదకరమైన పనులు చేయమని ఎవరు చేయమని బలవంతం చేయకూడదు అని ఏవయినా హాని చేసేందుకు ప్రయత్నిస్తే. వెంటనే నమ్మకమైన పెద్దలకు చెప్పాలి అని తెలిపారు. పిల్లలందరికీ సురక్షితంగా జీవించే హక్కు ఉన్నాదని ప్రతి ఒక్క బాలలు ప్రపంచానికి స్వాగతించబడాలి అని ఏ బాలికను గర్భంలోనే చంపకూడదన్నారు. అక్రమ దత్తతకు ఇవ్వకూడదని పుట్టిన ప్రతి బిడ్డను నమోదు చేసి వారికి ఓ అందమైన పేరు మరియు గుర్తింపు ఇవ్వాలి అని తెలిపారు.పిల్లలందరికీ సరైన విద్య పోషకాహారం ఆరోగ్య సేవలు లంబించాలి అని శారీరక, మానసిక, బావోద్వేగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు కల్పించాలి అని తెలిపారు. పిల్లలందరూ తమ అభిప్రాయాలు, భావనాలు, ఆలోచనలు స్వేచ్ఛగా చెప్పే హక్కు కలిగి ఉంటారు. వారు కోరుకున్న కార్యక్రమాలలో పాల్గొనాలి. క్రీడలు క్లబ్బులు, స్కాట్స్ గైడ్స్, , స్కాట్స్ గైడ్స్, ఎన్ సి సి, కళలు చిత్రలేఖనం, రచన, నృత్యం, వకృత్వం వంటివి ప్రోత్సహించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హసీని మాట్లాడుతూ పిల్లందరూ పాఠశాలలో జరిగే అన్ని కార్యక్రమాలలో క్రీడలలో పాల్గొనాలని వచ్చిన ఏ అవకాశాలను వదులుకోవద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో, నృత్యాలతో అలరింపచేశారు. మరియు బాలల హక్కులకు సంబంధించి ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు హసీనా మరియు పాఠశాల ఉపాధ్యాయులు,సి డబ్ల్యూ సి మెంబర్ ఉప్పలయ్య, మెదక్ సిడిపిఓ వెంకటరమణమ్మ,డిఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వాకెట్ నాగరాజు,షీ టీం నుండి ప్రమీల,భరోసా ఎస్ ఐ సుచిత, డి ఎం హెచ్ ఓ కార్యాలయం నుండి డా, హరిప్రసాద్, పారామెడికల్ శంకర్, సీనియర్ సిటిజెన్ పవన్, మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఆంజనేయులు, శ్రీనివాస్, నర్సింలు శంకర్, భరత్, సరితా, చైల్డ్ హెల్ప్లైన్ సిబ్బంది గంగాధర్, అశోక్, రాజేశ్వరి, సరితా మంజుల, ప్లాన్ ఇండియా కో ఆర్డినేటర్ రాహుల్, వెంకటేశ్వర్లు, సుజాత, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.







## మున్సిపల్ కార్మికులకు 26 వేల వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు

**గుమ్మడిదల, నవంబర్ 20 (సిరి న్యూస్)** : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ దశరథకు మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. వచ్చే పదహారు వేల 600 వేతనము సరిపోవడం లేదని అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ ఏర్పడి 11 నెలలు పూర్తవుతున్న నేటి వరకు యూనిఫామ్ లు చెల్లించలేదని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించిన ఏ ఒక్క కార్మికునికి ఉపయోగపడడం లేదని అన్నారు. విధి నిర్వహణలో కార్మికునికి కాలు విరిగితే ఏ ఒక్క అధికారి నేటి వరకు పట్టించుకోలేదని అన్నారు. అందుకోసం మున్సిపల్ అధికారులు ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ ఉన్న కాలం నుండి మున్సిపల్ వరకు విధులు నిర్వహిస్తున్నారని, అందుకోసం అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సబ్బులు, నూనెలు బెల్లం, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో రైన్ కోట్స్ ఇవ్వాలని అన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బడ్జెట్లో తగిన నిధులు కేటాయించకపోవడంతో, అనేక సమస్యలు పెండింగ్ లో ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రవీందర్, గుమ్మడిదల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, కోశాధికారి వీరేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌస్, ప్రధాన కార్యదర్శి మహేష్, సలహాదారులు రమేష్, లింగమ్మ, కిషన్ అమ్మ, కవిత, చంద్రయ్యలు పాల్గొన్నారు




## మంటలు చెలరేగి దగ్ధమైన లారీ



**జహీరాబాద్ నవంబర్ 20 (సిరి న్యూస్)** : కోహీర్ మండలం దిగ్వాల్ వద్ద 65వ జాతీయ రహదారిపై లారీలో మంటలు చెలరేగి దగ్ధమైంది. మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు కేబుల్ లోడుతో వెళుతున్న లారీ ఇంజన్ లో మంటలు చెల్లవేగడంతో గుర్తించిన డ్రైవర్ రోడ్డుపై ఆపి కిందకు దిగిపోయాడు. ఒక్కసారిగా మంటలు వ్యాపించి లారీ సహా అందులోని కేబుళ్లు కాలి బూడిద అయ్యాయి. ఫైబర్ కేబుల్ కావడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. లారీ అగ్ని ప్రమాదంతో హైదరాబాద్-ముంబయి మార్గంలో రాకపోకలు స్తంభించాయి. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపు చేయడంతో రాకపోకలను పునర్ధరించారు.

## అండర్ 18 వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

**గుమ్మడిదల, నవంబర్ (20 సిరి న్యూస్)** : తెలంగాణ 8వ అంతర్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్ 18 బాలుర, బాలికల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి తెలిపారు. 21న చేగుంట ఎంపీడీవో కార్యాలయ క్రీడా మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 1.1.2008 తర్వాత జన్మించి వారు మాత్రమే అర్హులు. తమ జన్మ ధృవపత్రాలు మరియు ఆధార్ ఒరిజినల్స్ తో పాటు ఒక సెట్టు జిరాక్స్ తో హాజరు కావలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ వెంకటేశ్వర్లు, సాయిరాం, ప్రధాన కార్యదర్శులు కే రవీందర్, ఏ కృష్ణ, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా విజయరాజు



- దళిత జర్నలిస్టు ఫోరం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయ రాజు నియామకం
- దళిత జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కమిటీలో స్థానం ఇవ్వాలని ఫోరం డిమాండ్

**సంగారెడ్డి, నవంబర్ 20 (సిరి న్యూస్)** : దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న దళిత జర్నలిస్టు ఫోరం (డీజేఎఫ్ ) కీలక నిర్ణయం తీసుకుంది. మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయరాజును నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఏ. డేవిడ్ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షునిగా రాపాక విజయరాజుకు నియామక పత్రం అందజేయడం జరిగింది.జిల్లా స్థాయి కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, జర్నలిస్టు సమస్యలను మరింత ప్రభావవంతంగా పరిష్కరించడానికి రాపాక విజయ రాజు నియామకం చేపట్టినట్లు ఫోరం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ ప్రభుత్వం దృష్టికి రెండు ముఖ్యమైన డిమాండ్లను తీసుకొచ్చారు.. దళిత జర్నలిస్టులకు రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీలో తక్షణమే ప్రతినిధిత్వం కల్పించాలని.అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని దళిత జర్నలిస్టులకు మొదటి విడతలోనే మంజూరు చేయాలని జర్నలిస్టుల హక్కుల కోసం ఫోరం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, దళిత జర్నలిస్టుల పురోగతికి ఈ నిర్ణయాలు అత్యంత కీలకమని కాశపోగు జాన్ స్పష్టం చేశారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రాపాక విజయరాజు, మెదక్ జిల్లాలో దళి



## వీరభద్ర స్వామి ఆలయంలో రుద్ర హోమం



**గుమ్మడిదల, నవంబర్ 20 (సిరి న్యూస్)** : భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్యను పురస్కరించుకొని గురువారం రుద్ర హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలే కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి నేతృత్వంలో ఆలయం ముందు ఏర్పాటు చేసిన హోమగుండంలో భక్తుల చేత రుద్రహోమ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్ గుప్తా, ఆలయ సిబ్బంది సోమయ్య, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు. రాజ గోపురం నిర్మాణం పనులను పరిశీలించిన స్వామివారు ఉత్తరాధికారి, జోషిమఠ్, ఉత్తరామ్నాయ పీఠము.బదరికాశ్రమము శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మానంద సరస్వతి స్వామివారు వీరభద్ర స్వామి ఆలయాన్ని గురువారం దర్శించుకున్నాడు. శ్రీశ్రీశ్రీ బ్రహ్మానంద సరస్వతి స్వామీ వారు ఆలయం ముందు నిర్మాణం జరిగే 143 అంతస్తుల మహా రాజ గోపురం నిర్మాణం పనులను పరిశీలించారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.